


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు 8


## జిల్లాలో తగ్గిన నేరాల రేటు

- పౌరుల భద్రతే లక్ష్యంగా పనితీరు
- గంజాయి, ఇసుక అక్రమ రవాణపై నిఘా
- 2025 వార్షిక నివేదిక అవిష్కరణ
- మీడియాకు వెల్లడించిన జిల్లా యస్‌పి డి. జానకి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లాలో గడిచిన ఏడాది కంటే ఈ సారి నేర సంఘటనాల రేటు తగ్గిందని జిల్లా ఎస్పి డి. జానకి అన్నారు. భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ పనితీరు భేషుగా ఉందన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా 2025 వార్షిక నివేదికను ఎస్పి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణ, ఇసుక అక్రమ రవాణ వంటి నేరాలపై నిరంతరం నిఘా పెట్టి అరికడుతున్నామని పేర్కొన్నారు. నేరపూరిత ఘటనలు జరగకుండా ఉక్కుపాదం మోపామన్నారు. నేరాల నియంత్రణ, ఎన్నికల భద్రత, మహిళలు-బాలికల రక్షణలో జిల్లా పోలీసుల సమర్థ పనితీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై కఠిన చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తున్నాము అని తెలిపారు. గామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కఠిన భద్రతా చర్యలు చేపట్టి ఎన్నికలను ప్రశాంతంగా,

మిగతా 2లో

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

- ఆసక్తి గలవారు పదవులకు దరఖాస్తులు చేసుకోండి
- డీసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పదవుల్లో అవకాశం లభిస్తుందన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా కార్పొరేటర్‌గా నిలబడాలనుకు నేవారు జిల్లా పదవులకు దరఖాస్తు చేసుకోవద్దని నా అభిప్రాయం అని అన్నారు. ఒకవేళ భవిష్యత్తులో కార్పొరేటర్‌గా, పదవిపరంగా కూడాపనిచేస్తామను కంటే దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. జిల్లాపరిశీలకులు గంజిభాస్కర్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పదవులు లభిస్తాయని అన్నారు. పార్టీ పరంగా జిల్లాలో డిసిసి అధ్యక్షుడిదే తుదినిర్ణయమని అన్నారు అన్నారు. పార్టీలైన్ దాటి, క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడితే ఎవరైనా సరే వేటు తప్పదని అన్నారు. జిల్లాలోని ప్రతి బ్లాక్‌కు ఒక జిల్లా ఉపాధ్యక్ష పదవి, బ్లాక్‌కు రెండు జిల్లా ప్రధాన కార్యదర్శి,లు, ప్రతి మండలానికి ఒక కార్యదర్శి పదవి, జిల్లా కోశాధికారి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక అధికార ప్రతినిధి, అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో జనాభా ఆధారంగా ప్రతి 10 డివిజన్ లకు ఒక ప్రధాన కార్యదర్శి, ఐదు డివిజన్లకు ఒక కార్యదర్శి పదవులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 29వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు. ఈనెల 31 లేదా వచ్చేనెల మొదటి వారంలో జిల్లా పార్టీ కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ బెక్కరి అనిత, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, అమరేందర్ రాజు, వసంత, రాఘవేందర్ రాజు, బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ గౌరవాన్ని నిలిపిన నేత వాజపేయి



- యువనేతలకు వాజపేయి జీవితం ఆదర్శప్రాయం
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శాంతకుమార్
- నిరంజన్ రెడ్డి, మేఘా రెడ్డి అహంకారపు మాటలకు త్వరలో స్వస్తి
- అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే.గువ్వల బాలరాజు
- రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే, ఎంపీ బీజేపీ వ్యక్తే
- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్





**సూర్య, వనపర్తి ప్రతినిధి:** దేశ గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలిపిన నాయకుడు మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శాంతకుమార్ కొనియాడారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల సన్మాన కార్యక్రమానికి ఆయన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే. గువ్వల బాలరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి.పోతుగంటి భరత్ ప్రసాద్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. అనంతరం కార్యకర్తల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ సిద్ధాంతాలు, విలువలతో రాజకీయం చేసిన అరుదైన మహనీయుడు వాజపేయి అన్నారు. వాజపేయి బలమైన దేశ నిర్మాణం కోసం తపిస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. తెలంగాణ సెంటిమెంటుతో టీఆర్ఎస్ గెలిచిందని... కేసీఆర్ అహ%శీ%కార పాలనతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఓడించారని.. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. దేశం కోసం సేవ చేసే అవకాశం ఒక్క బీజేపీతోనే సాధ్యమని అన్నారు. డబ్బులు, బెదిరింపులతో గెలుపు ఉండదని, నాయకత్వ లక్షణాలతో సాధ్యమని... యువనేతలకు వాజపేయి జీవితం ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు. నిరంజన్‌రెడ్డి, మేఘారెడ్డి అహంకారపు మాటలకు త్వరలో స్వస్తి:అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే.గువ్వల బాలరాజు స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు చాల చోట్ల పోటీ చేసి గెలిచారని..ఓడినా పోటీ చేసిన ప్రతి వ్యక్తి గెలుపుతో సమానమని.. కార్యకర్తకు చిన్న ముల్లునాటిన పంటితో పీకడానికి నేను సిద్ధమని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే. గువ్వల బాలరాజు వ్యాఖ్యనించారు. ప్రోటోకాల్ అనేది లేకుండా కార్యకర్తకు ఏ ఆపదవచ్చిన ఎల్లవేళలా అండగా ఉండేందుకు నాయకులు సిద్ధం కావాలన్నారు.

నిరంజన్ రెడ్డి, మేఘా రెడ్డి అహంకారపు మాటలకు త్వరలో స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే, ఎంపీ బీజేపీ వ్యక్తే:బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ ఇక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యే సర్పంచు ఎన్నికల్లో ఓడిపోతే.. సొంత పార్టీ నాయకులు మోసం చేశారని చెప్పడం సిగ్గుచేటని.. నిరంజన్ రెడ్డి అవినీతి, అహంకారపు మాటలకు ప్రజలు తగిన గుణ పాఠం చెప్పారని, ఎమ్మెల్యే మెఘా రెడ్డికి కూడా తగిన బుద్ధి చెప్పే రోజులు త్వరలో వస్తాయని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి.పోతుగంటి భరత్ ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో ఇక్కడి ఎమ్మెల్యే,ఎంపీ బిజెపి వ్యక్తి ఉంటారని.. అందుకు కార్యకర్తలు ఈ మూడేళ్లు బిజెపి బలపితం కోసం పోరాడాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఒక గ్యారెంటీ అమలు కాలేదని, దాన్ని కప్పిపుచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందని అన్నారు. సంఘ విద్రోహ శక్తుల నుంచి దేశాన్ని మోడీ, అమిత్ షా కాపాడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి,సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్, శ్రీశైలం, పురుషోత్తం రెడ్డి, పెద్ది రాజు, శ్రీనివాస్ గౌడ్,రామన్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,సీత రాములు, గజరాజుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట నియోజకవర్గానికి బి.ఆర్.ఎస్ రెగ్యులర్ ఇన్చార్జిని నియమించండి

**అచ్చంపేట సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ రెగ్యులర్ ఇన్చార్జిని నియమించాలని ఆపార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, కోరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపి పార్టీలో చేరిన అనంతరం టిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈనెల 28న కేటీఆర్ నాగర్‌కర్నూల్ పర్యటన నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ అచ్చంపేట నియోజకవర్గం ఇన్చార్జిని ప్రకటిస్తారని చర్చ మొదలైంది. నియోజకవర్గానికి బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిని నియమించి పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలని పార్టీ ముఖ్య నేతలు కోరుకుంటున్నారు.

## జిల్లాలో తగ్గిన నేరాల రేటు

(మొదటి పేజీ తరువాయి)



నిష్పక్షపాతంగా నిర్వహించారు. ఎన్నికల తనిఖీల్లో రూ.11,08,250 నగదు, 1050.23 లీటర్ల మద్యం (విలువ రూ.6,93,858) స్వాధీనం చేసుకోగా, రూ.7,200 విలువగల ఉచితాల పంపిణీ సామగ్రి పట్టుబడింది. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 9 కేసులు నమోదు చేసి, 458 మెమోలు జారీ చేసి, 640 మందిని బౌండ్ ఓవర్ చేశారు. 73 నాకాబందీ ఆపరేషన్లతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. నేర నియంత్రణలో భాగంగా 2024లో 5937 కేసులు నమోదుకాగా, 2025లో 5662 కేసులు మాత్రమే నమోదయ్యాయి, దీంతో నేరాల రేటు సుమారు 5 శాతం తగ్గింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు 2024లో 9252 కాగా, 2025లో 11775 దరఖాస్తులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకున్నారు. మహిళలు మరియు బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, పోలీసు సురక్షా కళాబృందం మరియు భరోసా కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. "ప్రజాభద్రత పోలీసు బాధ్యత" అనే నినాదంతో గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. భరోసా కేంద్రంలో 168 కేసులు నమోదు కాగా, 119 కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించగా, ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు 2024లో 235 కాగా 2025లో 231 అయ్యాయి. ప్రాణాంతకము కాని ప్రమాదాలు 2024లో 255 కాగా 2025లో 286 అయ్యాయి. జాతీయ రహదారుల్లో ప్రమాదాలు 2024లో 425 నుంచి 2025లో 475కు పెరిగాయి. ఇతర రహదారుల్లో ప్రమాదాలు 2024లో 140 కాగా 2025లో 155 అయ్యాయి. మొత్తం రోడ్డు ప్రమాద కేసులు 2024లో 1055 కాగా, 2025లో 1103 నమోదయ్యాయి. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుని 2025లో 3245 కేసులు, 2024లో 2578 కేసులు నమోదు చేశారు. 2025లో రూ.32,59,386 జరిమానా, 2024లో రూ.28,94,085 జరిమానా విధించగా, 2025లో 21 మందికి, 2024లో 5 మందికి జైలు శిక్షలు విధించబడ్డాయి. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా 2025లో 1475 దరఖాస్తులు స్వీకరించి 220 కేసులు నమోదు చేశారు. మొత్తం రూ.2,18,17,758 నష్టం జరగగా, అందులో రూ.1,98,79,364 విలువైన మొత్తాన్ని బాధితులకు తిరిగి అందించారు. గత సంవత్సరం కంటే 125 కేసుల్లో ఎక్కువగా రికవరీ చేయడం విశేషం. ఆస్తి నేరాల రికవరీ 29.85% నుంచి 46.89%కు పెరిగింది. 2025లో 327 ఆస్తి నేర కేసులు నమోదు కాగా, 215 మందిని అరెస్టు చేసి రూ.99,83,318 విలువైన ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై 32 మందిని అరెస్టు చేసి 11.850 కిలోల గంజాయి, 22 కిలోల ఆల్ప్రాజోలం (విలువ రూ.15,23,125) స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల ద్వారా ఈ సంవత్సరం 1059 మంది బాలురు, 17 మంది బాలికలను బాల కార్మికులుగా ఉన్న స్థితి నుంచి విముక్తి చేసి కుటుంబాలకు అప్పగించారు. 2025 మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా ఆసియా ఖండానికి చెందిన 22 మంది సుందరీమణుల పిల్లలమర్రి సందర్శనను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు. అలాగే జిల్లా మహిళా ఏఎస్ఐ వనజా రెడ్డి జాతీయ స్థాయి యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించగా, మహిళా కానిస్టేబుల్ రాధిక 74వ ఆల్ ఇండియా పోలీస్ క్లస్టర్ గేమ్స్‌లో ఆర్మ్ రెజ్లింగ్‌లో పథకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఇకపై కూడా ప్రజల భద్రత, మహిళల రక్షణ, బాలల సంక్షేమం, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు.

## అచ్చంపేట పట్టణంలో సిపిఐ శతజయంతి ఉత్సవాలు

**అచ్చంపేట సూర్య న్యూస్. :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా సిపిఐ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ నేతలు మాట్లాడుతూ పార్టీ చరిత్ర మరియు ఉద్యమాల్లో సిపిఐ పాత్రను ప్రజలకు వివరించారు. ఈ శత జయంతి ఉత్సవాలలు ప్రజల్లోకి తీసుక వెళ్లేందుకు దోహద పడతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నేతలు పెర్ముల గోపాల్, గాదే పరంధాములు, ఎండి.బషీర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ప్రాంగణంలో అక్రమ చొరబాటును సహించం

**- ప్రాణ ప్రతిష్ట లేకుండా వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని పెడతారా?**

**- హిందువుల మనోభావాలను దెబ్బతీసే ఊరుకోం**

**- విశ్వకర్మల ఆరాధ్య దైవం విరాట్? పోతులూరి స్థలాన్ని కాపాడేందుకు ప్రాణ త్యాగానికైనా సిద్ధం**

**- అఖిలపక్ష కమిటీ వేయాలని ఎమ్మెల్యే యెన్నంకు వినతి**



**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహేంద్రస్వామి మఠం ప్రాంగణంలో అక్రమ చొరబాటును సహించము అని విశ్వకర్మ సంఘం నాయకులు హెచ్చరించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు కలియుగ వైకుంటుడైన శ్రీవెంకటేశ్వర స్వామిని దేవుడిని ఉపయోగించుకుం టున్నారని వారు తెలిపారు. ఎన్నో ఏళ్ల క్రితం మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా ప్రాంతంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠాన్ని నిర్మించుకునేందుకు 1967లో నాటి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని, దీంతో అక్కడ కాలజ్ఞాని ఐన శ్రీ పోతులూరి వీర భ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని విశ్వకర్మలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. అలాంటి ప్రవిత్రమైన ప్రాంతంలో కొందరు రాజకీయ నాయకులు కుతంత్రాలు చేసి ఎలాంటి ప్రాణ ప్రతిష్ట చేయని వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అప్పటికప్పుడే స్థాపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఐతే ఎలాంటి ప్రాణ ప్రతిష్ట చేయకుండా కలియుగ వైకుంఠుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం కూడా అందరికీ అరిష్టమని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నమేనని వారు పేర్కోన్నారు. ఐతే 1976-77 లో ఇక్కడ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని ప్రతిపాదన వచ్చినప్పటికీ... అక్కడ కేవలం 12 గుంటుల భూమి మాత్రమే అందుబాటులో ఉండటం, వెంకటేశ్వర స్వామి ఆలయానికి మరో 8 గుంటల భూమి అవసరం ఉండటంతో ఆలయ నిర్మాణం సాధ్యం కాలేదని విశ్వకర్మ సంఘాల నాయకులు తెలిపారు. దీంతో వెంకటేశ్వర స్వామి ఆలయకమిటి తరపున నాటి కాటన్ మిల్ యజమాని ఆర్.కె అగర్వాల్, వీరభ్రహ్మేంద్రస్వామి వారి మఠానికి చెందిన స్థలం వెనక భాగంలో నుంచి 500 గజాల స్థలాన్ని ఇవ్వాలని కొరారు. ఐతే వారి విజ్ఞప్తికి స్పందిన నాటి పాలకులు వీర భ్రహ్మంద్రస్వామి మఠంకు చెందిన 500 గజాల స్థలాన్నికేటాయించాలని కేవలం ఉత్తర, ప్రత్యుత్తర్వులు మాత్రమే జరిపారని, కానీ 500 గజాలు కేటాయించాలని ఎక్కడ కూడా ధృవీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేయలేదని విశ్వకర్మ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఇందుకు సంభందించిన అన్ని ఆధారాలు తమ ఉన్నాయని, ఈ విషయం పై చర్చించేందుకు అఖిలపక్ష కమిటిని వేసి తాము అన్ని ఆధారాలు చూపిస్తామని వారు తెలిపారు. వీరభ్రహ్మేంద్రస్వామి మఠం ప్రాంగంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సరిపడు స్దలం లేనందుకు వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి తరపున... కాటన్ మిల్లు యజమాని ఐన ఆర్.కె అగర్వాల్ ప్రస్తుత కాటన్‌మిల్లు ప్రాంగణంలో రెండు ఎకరాలు కేటాయింపజేసుకుని... ఆ రెండు ఎకరాల్లో శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణం జరుపుకున్నారని వారు స్పష్టం చేశారు. నాడు అందరి సమ్మతితోనే కాటన్ మిల్లు ప్రాంగణంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించుకున్నారని, కానీ ఇవన్ని తెలియని కొందరు వ్యక్తులు స్వార్థ రాజకీయాలకోసం మల్లీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం పేరుతో వీరభ్రహ్మేంద్రస్వామి మఠంకు చెందిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని శ్రీ ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ స్థలాన్ని కబ్జాకు గురికాకుండా తాము కాపాడుకుంటామని, అవసరమైతే ఇందుకోసం అన్ని రకాల పోరాటం చేసేందుకు తాము సిద్దంగా ఉన్నామని శ్రీ ముద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం కమిటీ సబ్యులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మసానిపల్లి వీరభహ్మాచారి, ప్రభాకర్‌చారి, పాలకొండ వీరభ్రహ్మాచారి, గార్లపాడు మల్లిఖార్జున్ చారిలు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణానికి సర్పంచ్ లక్ష విరాళం

**- గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు**

**- సోదరభావానికి సజీవ ఉదాహరణగా అంటున్న ప్రజలు**




**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలకేంద్రంలో పరమత సహనం, సోదరభావానికి నిదర్శనంగా నిలిచే కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు మసీదు నిర్మాణం కోసం ముస్లిం సంఘాల నాయకులకు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, అన్ని మతాలను గౌరవిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. హిందూ%-%ముస్లింలు భాయి భాయిగా కలిసిమెలిసి ఉంటూ గ్రామాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఉదారతకు కృతజ్ఞతగా ముస్లిం సంఘాల నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగరాజు,జక్కుల నరసింహ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొని ఐక్యతకు తమ మద్దతు ప్రకటించారు.పెద్దకొత్తపల్లి గ్రామం సోదరభావానికి చిరునామాగా నిలుస్తూ, సమాజానికి ఆదర్శంగా మారుతోందని గ్రామస్తులు ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ దండు స్వామి మృతి

**- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**- ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి కండ్లు దానం చేసిన కుటుంబ సభ్యులు**

**- అంతిమ సంస్కారానికి రూ.10వేలు సహాయం చేసిన మాజీ వైస్ ఎంపీపీ**



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు,సోషల్ మీడియా కార్యకర్త దండు స్వామి(30) అనే వ్యక్తి గురువారం రాత్రి జడ్చర్ల మండల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త దండు స్వామి గురువారం జడ్చర్ల నుండి కాకర్లపహాడ్ గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా జడ్చర్ల మండలం, బండమీదిపల్లి గ్రామం దగ్గర ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో దండు స్వామికి తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కాకర్లపహాడ్ గ్రామంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,మండల బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు దండు స్వామి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, స్వామి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. స్వామి గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని,మండల బీఆర్ఎస్ పార్టీ ఒక యువ నాయకుని కోల్పోయిందని,స్వామి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు.కాగా స్వామి మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించగా, ప్రభుత్వ వైద్యులు స్వామి పార్థివ దేహానికి



పోస్టుమార్టం నిర్వహించారు. కాగా దండు స్వామి భార్య లావణ్య, తల్లిదండ్రులు ఉషనమ్మ, వెంకటయ్యలు స్వామి కండ్లను దానం చేస్తామని తెలపడంతో, హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆస్పత్రి చెందిన వైద్యులు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని దండు స్వామి కండ్లను స్వీకరించారు. స్వామి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం పట్ల పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. కాగా స్వామి అంతిమ సంస్కారానికి కాకర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మండల మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి రూ.10వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు.

సూర్య
3
శనివారం
27 డిసెంబర్ 2025

## హైదర్ షాకోట్‌లో జరగబోయే గాయత్రి మహా యజ్ఞానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) బండ్లగూడ జాగిర్ సర్కిల్ 123 పరిధిలోని హైదర్ షాకోట్ లో ఈ నెల 28వ తేదీ ఆదివారం జరగబోయే గాయత్రి మహా యజ్ఞానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ న.. లోక కళ్యాణార్ధం నిర్వహించే గాయత్రి మహా యజ్ఞంలో పాల్గొనాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ప్రత్యేకంగా ఆహ్వానించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ గాయత్రి మహా యజ్ఞ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వీరేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ






మహేశ్వరం, మేజర్‌న్యూస్( డిసెంబర్ 26):భారతీయ జనతపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తుక్కుగూడలోని తన నివాసంలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో చేరుకుని పుష్పగుచ్చం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాణిక్యమ్మగూడ మాజీ సర్పంచ్ మాసారం చంద్రయ్యగౌడ్, జిల్లా కిసాన్‌మోర్చ ప్రధానకార్యదర్శి, మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్,మహేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు టి.యాదీష్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్‌లు బోధ యాదగిరిరెడ్డి, కొప్పుల పద్మ శివయ్యగౌడ్ జాపాల భావనసుధాకర్,బాకి విలాస్, మాజీ ఎంపీటీసీ మధుమోహన్ గుప్త, మండల ప్రధానకార్యదర్శి శ్రావణ్, నోముల ఉపసర్పంచ్ దుర్గేష్, మునావత్ దేవేందర్ నాయక్, నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రంగనాథ స్వామి ఉత్సవాలకు ఆహ్వానం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా పురానాపూల్, జియాగూడ రంగనాథ స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠోత్సవములకు జల్ పల్లి నాయకులను ఆహ్వానించిన సామాజిక సంఘకర్త ఘనటే రాజు. ఈ మేరకు శుక్రవారం జిహెచ్ఎంసి జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్ కు, రాజు ఆహ్వాన పత్రిక అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా జియాగూడ రంగనాథ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని, ఉత్సవాలలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, రంగనాథ స్వామి ఆశీస్సులు పొందగలరని కోరారు.

## ఏస్తు క్రీస్తు బోధనలు అందరికి ఆదర్శం

★సర్పంచ్ కొంతం సబిత యుగేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26): ఏస్తుక్రీస్తూ బోధనలు అందరికీ ఆదర్శనీయమని సర్పంచ్ కొంతం సబితా యుగేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాచుపల్లి క్రిస్మస్ పర్వదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ...ఏసు ప్రభువు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగిరిశెట్టి నరేష్, వార్డు సభ్యులు ఎర్ర ప్రమీల, ఇస్తారి అనిత, ఎగిశెట్టి రాజు దువ్వాసి నర్సింహ, చెవులపల్లి కృష్ణ,ఎర్ర మాన స, మద్దెల శాంతమ్మ, పాస్టర్ భాస్కర్, మాజీ ఎంపీటీసీ గుండాల సురేష్, మాజీ సర్పంచ్ ఆరోగ్యరెడ్డి, దొడ్డ కీర్తి కుమార్‌రెడ్డి, మద్దెల శ్రీశైలం, పెద్దిగాని శ్రీశైలం, మహేందర్, రజిత,చర్చి సభ్యులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి

-ఘనంగా శత జయంతి ఉత్సవాలు -సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) : చేవెళ్ల నియోజకవర్గంలో సీపీఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని భూపోరాట కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా చేవెళ్ల మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చేవెళ్లలోని భూపోరాట కేంద్రంలో శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, సీపీఐ జిల్లా కార్యవర్శి వడ్ల సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా రామస్వామి సీపీఐ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ పార్టీ తరపున గెలిచిన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రామస్వామి మాట్లాడుతూ.... 100సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటం చేసిన ఘనత సీపీఐ పార్టీదన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసింది ఎర్రజెండా అని, భూమి కోసం భుక్తి కోసం నిరంతరం బడుగు, బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసింది ఎర్ర జెండా అని కొనియడారు. ఈకార్యక్రమంలో బీకేఎం జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గీతా కార్మికుల నాయకుడు ఎం.సుధాకర్‌గౌడ్, ఇంచార్జీ జిల్లా అధ్యక్షులు ఎండి మక్బుల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



కందుకూరు మండలం కొత్తూరులో చెన్నకేశ్వర్ గురుస్వామి స్వగృహంలో చండిహోమం, అయ్యప్ప పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు రామ్ పంతులు,సన్నిదానం గురుస్వామి ఏ.కుమార్ గురుస్వామి,అయ్యప్ప మాలధారణ స్వాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మేజర్‌న్యూస్, కందుకూరు

## కడ్తాల్ 2వ వార్డులో నీటిసమస్య పరిష్కారానికి సర్పంచ్ భిక్షపతి హామీ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): కడ్తాల్ గ్రామపంచాయతి 2వ వార్డులో ప్రజలు నీటి సమస్యతో బాదపడుతున్నట్లు 2వ వార్డుసభ్యురాలు నూర్జహాన్ బేగం సర్పంచ్ రాయికంటి బిక్షపతికి వివరించారు. దీంతో స్పందించిన ఆయన కాలనీని సందర్శించి నీటి ఇబ్బందుల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి కొత్తబోర్ వేయిస్తామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెరుమాళ్ళ లక్షమమ్మమల్లయ్య, కర్రోళ్ళ కృష్ణవేణి రమేష్ కళ్యాన్‌కర్ భానుకిరణ్, ఎర్రోళ్ల యాదయ్య, జంగయ్య, శ్రీశేలం, మహేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, నర్సింహా, కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా...

**షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**



షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి, బోడంపహాడ్, తాళ్లపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి పర్యటించారు. తాళ్లపల్లి లో కూకట్పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు తండ్రి సాములయ్య,మన్మర్రి లో టిఆర్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి, బోడంపహాడ్ లో సుధాకర్ రెడ్డి బంధువు గూడూరు రాంరెడ్డి, బాలకృష్ణ తండ్రి మల్లయ్య మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ః మున్సిపాలిటీలను జిహెచ్ఎమ్‌సిలో వీలినం చేసేటప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌ను ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కనీసం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలను, 51 గ్రామ పంచాయితీలను జిహెచ్ఎమ్‌సిలో విలీనం చేయాలని జిఓ. 264 విడుదల చేయడం సరైన పద్దతి కాదని అన్నారు. ప్రజల నుండి అభ్యంతారాలు కోరగా 5935 అభ్యంతరాలు రాగా సరైన కారణాలు చూపకుండా 4891 అభ్యంతరాలను తిరస్కరించడం భావ్యం కాదని ప్రజలు గొగ్గొలు పెడుతున్నారని తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాలి

### - జీలుగుపల్లి సర్పంచ్ కాట్రావత్ రవీందర్



**లింగాల సూర్య న్యూస్:** సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలు ఆర్థిక స్వలాంబన సాధించి స్వశక్తితో ఎదగాలని జీలుగుపల్లి సర్పంచ్ కాత్రావత్ రవీందర్ అన్నారు. శుక్రవారం జీలుగు పల్లి లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందనారు. మహిళలను చైతన్యపరిచి వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు పాటు పాడాలని అన్నారు. పొదుపు సంఘాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పూరోభివృద్ధి చెందుతుందని అన్నారు.పొదుపు చేసుకొని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాల్లన్నారు. గ్రామసంఘాలు తరచుగా సమావేశమై సంఘాల నిర్మాణం, వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించు కోవాలని సూచించారు. మహిళలు ఆర్థిక సాధికారికత సాధించేందుకు గ్రామ సంఘాలు బల పడాలన్నారు. స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలాన్నారు. మహిళా సమాఖ్య కంప్యూటర్ ఆపరేటర్ రవి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మీ రుణం మర్చిపోను

### - సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ముస్లిం సోదరులు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డిని మసీదుకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితంలో మాట ఇచ్చానంటే వెనక్కి తీసుకోనని అత్యధిక మెజార్టీతో ఒక స్వతంత్ర అభ్యర్థిని గెలిపించడం అంటే మాటలకు అందని ఘన విజయం అని, ముస్లిం సోదరులకు అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. నాకు అన్ని మతాలు సమానమేనని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుంటానని ఆయన ముస్లిం సోదరులకు వాగ్దానం ఇచ్చారు. అనంతరం ఆయన ముస్లిం సోదరుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, గుట్ట ఉస్మాన్, యాహియా, మగ్బూల్, కండక్టర్ ఖాజా, ఇమ్రాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమం



**సూర్య న్యూస్ అమ్రాబాద్ :** ఈ రోజు అమ్రాబాద్ గ్రామంలో సర్పంచి శ్రీ చిగుర్ల కోటయ్యచే ఉచిత నట్టల నివారణ కార్యక్రమ%శీ% ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని గొర్రెల మరియు మేకల పెంపక దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమం లో అమ్రాబాద్ మండల పశు వైద్యుడు డా. %ఎ%. రాజు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో చెంచుల సమస్యల దశల వారీగా పరిష్కారం

**- చెంచు పెంటల్లో మౌలిక వసతుల కల్పన**
**- చెంచుల వలసల నివారణకు పకడ్బందీ చర్యలు**
**- శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం**



**లింగాల, సూర్య న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా అటవీ ప్రాంతంలోని చెంచుపెంటల్లో జీవనం సాగిస్తున్న చెంచు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో దశలవారిగా పరిష్కరించి, పెంటలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం తెలిపారు. శుక్రవారం నిర్మన్ స్వచ్ఛంద సంస్థ ఎర్రపెంటలో చేపట్టిన బహిరంగ ప్రదేశంలో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరంగాపురం, ఎర్రపెంట చెంచుపెంటల్లో అంతర్గత రహదారుల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. చెంచులు అన్ని రంగాలలో వెనుకబాటు తనానికి చదువుకోకపోవడమే కారణమని అన్నారు. అదేవిధంగా కలుషితమైన నీరు త్రాగడం వల్ల రోగాల బారిన పడుతున్నారని, చెంచు పెంటలకు రవాణా సౌకర్యం లేక చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందడంలేదని వాపోయారు. విద్యా, వైద్యం, తాగునీరు,రవాణా సమస్యలు చెంచుల అభివృద్ధికి అడ్డంకిగా మారాయని వాటి పరిష్కారంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న చెంచులకు అటవీశాఖ అధికారుల ఆంక్షల ల వల్ల స్థానికంగా ఉపాధి కరువై చేసేది లేక కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ సూదురా ప్రాంతాలకు వలసకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కోంటూన్నారని, గుంపుమేస్త్రిల ఆగడాలు భరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెంచుల వలసల నివారణలో భాగంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో చెంచులకు వివిధ జీవనోపాధిలపై శిక్షణ ఇప్పించి స్థానికంగా ఉపాధి కల్పిస్తామని భరోసా కల్పించారు. శ్రీరంగపూరం గ్రామ పంచాయతీలో ప్రధాన సమస్యగా ఉన్న ఏజెన్సీ సర్టిఫికెట్ల జారీ అంశంలో ఎమ్మెల్యేతో పాటు అధికారుల దృష్టికి తెచ్చి సత్వర పరిష్కా రానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చెంచు గిరిజన నాయకులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలి

**- కోడేరు అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి**

**- సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి**



**కోడేరు, సూర్య న్యూస్:** కోడేరు మండల కేంద్రం ఎన్నో ఏళ్లుగా వెనుకబాటుతనానికి గురైందని ఇట్టి విషయాన్ని గమనించి కోడేరు మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరిస్తూ మరింత ముందుకు సాగాలని కోడేరు సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉప సర్పంచ్ మాసయ్య, మాజీ సభ్యుడు అబ్దుల్ కరీం, మరియు వార్డు మెంబర్లతో కలిసి ముమ్మర చర్యలు చేపట్టారు. శుక్రవారం కూడా అభివృద్ధి పనుల్లో భాగంగా వార్డు వార్డును పరిశీలిస్తూ సమస్యాత్మకంగా ఉన్న పాత ఇంటి గోడలను కూల్చివేసి , కంప చెట్లను తొలగించి కాలనీలలోనీ రహదారులకు ఇబ్బంది కలగకుండా జెసిబి సహాయంతో ముమ్మరంగా పనులు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలల చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించి పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. అలాగే బీసీ కాలనీలోని మురుగు కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకుగాను అదనపు కూలీలను ఏర్పాటు చేసి పారిశుద్ధ పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అలాగే బీసీ కాలనీలో గత కొన్ని రోజులుగా తాగునీటి ఇబ్బంది ఉండడంతో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ సిబ్బందిని పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రతి ఒక్కరూ సహకరిస్తూ మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# విద్యార్థులు ఆవిష్కరణ దిశగా ఎదగాలి

**- ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ - ఆకట్టుకున్న ఎస్ఎల్‌సి**





**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** శుక్రవారం పట్టణ కేంద్రం మర్లు లోని గీతం గ్లోబల్ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా మండల విద్యా శాఖ అధికారి లక్ష్మణ్ సింగ్ హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి నుండే సృజనాత్మక ఆలోచనలకు పదునుపెట్టి అన్ని సబ్జెక్టులలో విషయభాండాగారాన్ని సంపాదించి భవిష్యత్తులో తాము ఎంచుకున్న రంగంలో రాణించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. లెడ్‌లో సామాన్య శాస్త్రం, జీవశాస్త్రం, భౌతిక ,రసాయన శాస్త్రం, గణితం, తెలుగు, హిందీ, ఆంగ్ల విభాగాలలో వివిధ ప్రయోగ నమూనా ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రెసిడెంట్ సాయి బన్న గౌడ్ మాట్లాడుతూ,విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సంపూర్ణ జ్ఞానం పొందాలన్నారు.కరెస్పాండంట్ సుధారాణి మాట్లాడుతూ, ఈనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించిన లెడ్ ఛాంపియన్షిప్ కు రాష్ట్రంలోని వివిధ పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు పాల్గొనగా చాంపియన్ షిప్‌లో 12 మంది విద్యార్థులు జాతీయ స్థాయి చాంపియన్ షిప్‌కు ఎంపికవగా మహబూబ్ నగర్ గీతం గ్లోబల్ పాఠశాల 8వ తరగతి చదువుతున్న ధనుష్ రెడ్డి, అభిరామ్‌లు ఎంపికయ్యారని తెలిపారు. జనవరి 30న బెంగళూరులో నిర్వహించే జాతీయస్థాయి లెడ్‌ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలిపారు. కరస్పాండెంట్ క్రిష్ణ మాట్లాడు తూ విద్యార్థి దశనుండే తమ ఆలోచనలతో ఆవిష్కరణ దిశగా అడుగులు వేయాలని తెలిపారు. అనిల్ సుంకర మాట్లాడుతూ విద్యార్థులకు లెడ్, ఎల్గా, అబకాస్ ఐఐ టీ,నీట్ టాపిక్స్ ను ప్యానెల్ బోర్డు ద్వారా తమ ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తెలిపారు.లెడ్ కు హాజరైన అప్రత్యేక అతిథి వినోద్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన పలు ప్రయోగ నమూనాలు ఆలోచింపజేసేటట్లుగా ఉన్నాయని కొనియాడారు. విద్యార్తులు అందించిన తరగతికి మాత్రమే పరిమితం కాకుండా వినూత్నంగా ప్రయోగాలతో, విలువలతో



కూడిన విద్యను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈనెల 24న శ్రీనివాస కాలనీ మెయిన్ బ్రాంచ్‌లో నిర్వహించిన లెడ్ కు మాజీ మునిసిపల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్ ట్రస్మా అధ్యక్షుడు లక్ష్మణ్ హాజరవ్వగా, నిన్న గీతం గ్లోబల్ పాఠశాల మర్లులో నిర్వహించిన లెడ్‌కు ఎంఈఓ లక్ష్మణ్ సింగ్ అతిథిగా హాజరయ్యారు. ఈ రోజు జడ్చర్ల గీతం పాఠశాలలో, 29న మహబూబ్‌నగర్ మర్లులోని గీతం బ్రైట్ గ్రామర్ పాఠశాలలో లెడ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సమీర్, నూర్జహాన్, ఓం ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. లెడ్‌కు సహాయ సహకారాలు అందజేసిన ఉపాధ్యాయ బృందాన్ని కరస్పాండెంట్ సుధారాణి, క్రిష్ణ. సుంకర అనిల్ అభినందించారు.

# బీజేపీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు

- సర్పంచులపై ఎమ్మెల్యే.మేఘారెడ్డి వ్యాఖ్యలు సరికాదు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. అయ్యగారి ప్రభాకర్ రెడ్డి
- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నారాయణ



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ సర్పంచులను గెలిపిస్తే అలా విజయం సాధించిన వారిని గేటులోకి రానివ్వనని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. అయ్యగారి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం శ్రీలక్ష్మి కృష్ణగార్డెన్ జరిగిన కార్యకర్తల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి పక్ష సర్పంచులను గేటులోకి రానివ్వనని ఎమ్మెల్యే. మేఘా రెడ్డి అనడం పద్దది కాదని.. మీ సీఎం.రేవంత్ రెడ్డి నిధుల కోసం ప్రధాని.మోడీ వద్దకు వెళితే అలాగే గెంటీ వేయాలా అని ప్రశ్నించారు. జమ్మూకాశ్మీర్ లో తీవ్రవాదులు హిందువులను చంపితే కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు నోరుమెదపలేదని మండిపడ్డారు. బీజేపీ సర్పంచు అభ్యర్థులు డబ్బులు, ప్రలోభాలకు లొంగలేదని... ఓ ఒక్క బీజేపీ కార్యకర్త జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తేలేదన్నారు.

**బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ:** బీజేపీ జిల్లా అధ్యక్షులు. నారాయణ రిజర్వేషన్ల పేరుతో బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు. నారాయణ ఆరోపించారు.స్థానిక ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి, మేఘా రెడ్డి బీజేపీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేశారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.బిజెపి తలుచుకుంటే అహంకారపు నాయకులను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

# ఐజ ఎస్సీ కాలనీలో వైభవంగా క్రిస్మస్ క్రీడా పోటీలు

- మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఆటల పోటీలు



**ఐజ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని ఎస్సీ కాలనీలో క్రిస్మస్ పండుగ వేడుకలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సులోచనమ్మ ఆధ్వర్యంలో కాలనీవాసుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలను నిర్వహించారు. పండుగ పూట కాలనీలో సంతోషం వెల్లివిరిసేలా ఆమె చేసిన ఈ ప్రయత్నంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రీడా సంబరాల్లో భాగంగా చిన్నారులకు పరుగు పందెం మరియు చెంచా ఆట మహిళలకు ఉత్సాహాన్నిచ్చే కుర్చీలాట మరియు యువత కోసం కో-కో వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సులోచనమ్మ బహుమతులను అందజేశారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆమె ప్రత్యేకంగా అభినందిస్తూ, పండుగలు మన మధ్య సోదరభావాన్ని పెంచాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సులోచనమ్మ కేవలం పండుగ సందర్భాల్లోనే కాకుండా, సాధారణ రోజుల్లో కూడా కాలనీ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇంతకుముందు కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన, కాలనీ పరిశుభ్రత వంటి అనేక ఉపయోగకరమైన పనులను ఆమె చొరవతో పూర్తి చేశారని వారు గుర్తు చేసుకున్నారు. ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కాలనీ అభివృద్ధికి పాటుపడుతున్న సులోచనమ్మ కి ఈ సందర్భంగా ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ ఎస్సీ కాలనీ ప్రజలు కులమతాలకు అతీతంగా భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. పండుగ పూట అందరినీ ఏకతాటిపైకి తెచ్చి ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా కాలనీలో నిజమైన పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్ఫింగ్ ఫోటోలతో నయవంచన

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపణ




**ఆత్మకూర్/ మేజర్ న్యూస్:** పార్టీలు మారిన చరిత్ర మీది మానాయ కుడిపై బురదజల్లే సహించబోము అనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూ రు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. రాజకీ యాల్లో మచ్చలేని నాయకుడు మంత్రి వాకిటి శ్రీహరి అదే అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు మాట్లాడారు. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మార్ఫింగ్ ఫోటోలతో నయవంచనకు దిగి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అని అన్నారు. అమరచింత పట్టణంలో మా మంత్రిపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లేనిపోని ఆరోపణలు చేశారని అన్నారు. పార్టీ నీవు మారి మా మంత్రి మారినట్లు తెలిపినారు, అది మార్కింగా పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఐదు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే పార్టీ నీవు వెన్ను దన్ని టిఆర్ఎస్ పార్టీలోకి పోయినది మీరు కాదా, ఎన్ని కోట్లకు అమ్ముడు పోయింది మాకు తెలియదా అని అన్నారు. ఆనాడు ప్రజలు తెప్పించుకున్నారని అన్నారు .పొంతల లేని ఫోటోలు తీసుకోవచ్చు ఈ విధంగా పార్టీ అయి మారినది మా నాయకుడు పై ఆరోపణ చేయడం సమంజసం కాదని అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ఎన్నడు జరిగినటువంటి ఎవ్వరు ఊహించనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులకు కడుపు మంట లేస్తుందని అసహనం వ్యక్తం చేశారు. తమ నాయకుడు మక్తల్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మచ్చలేని నాయకుడని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్నారని ఇది చూసి కొంతమంది తట్టుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రి వాకిటి శ్రీహరి గారు గతంలో పార్టీలు మారినట్లు ఫోటోలను మార్ఫింగ్ చేసి తప్పుడు కూతలు కూస్తున్నారని, ఇలాంటి మార్ఫింగ్ ఫోటోలు ఎన్ని అయినా సృష్టించవచ్చుని, ఇలాంటి మార్ఫింగ్ ఫోటోలు సృష్టించడం పెద్ద పని కాదని ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలుసని స్పష్టం చేశారు. పార్టీలు మారిన చరిత్ర మీది అని అష్ట కష్టాలు పడి కాంగ్రెస్ కార్యకర్తలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపిస్తే టిఆర్ఎస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే గారి ఆరోపణలను ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామనీ వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మక్తల్ నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, వీలైతే సలహాలు సూచనలు ఇవ్వాలే తప్ప అభివృద్ధిని అడ్డుకోవాలని, అభివృద్ధిని చూసిజీర్ణించుకోవాలనే దురుద్దేశాలను ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలుకుతున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట నరసింహారావు, బంగారు భాస్కర్, దామోదర్, బుచ్చన్న, శాలం, జుబేర్, అబ్దుల్లా, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యం

- ప్రజా పోరాటాలకు వందేళ్లు
- సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం



**అమరచింత, సూర్యన్యూస్:** సమసమాజ నిర్మాణమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యమని సిపిఐ మండలకార్యదర్శి అబ్రహం అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో యూనియన్ బ్యాంకు సమీపంలో ఉన్న సిపిఐ జండా కట్ట దగ్గర ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఏ రవీందర్ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం కంటే ముందు పేద ప్రజల అభ్యున్నతికి హక్కుల సాధనకు కృషి చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని వివరించారు. ఆనాడు తెల్ల దొరల పాలనను అంతమొందించడంలో సిపిఐ పాత్ర కీలకమని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజా సమస్యలపై, రైతాంగ సమస్యలపై పోరాటం చేస్తూ నిరవధికంగా ఉద్యమాలను నడిపిస్తున్న ఏకైక పార్టీ అని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక సమరశీల సమస్యల పోరాటాలు, దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు దేశంలో మత సామరస్యం నిర్మించేందుకు ప్రాంతీయ విభేదాలు లేకుండా ప్రజలను చైతన్యం చేసి హక్కుల సాధన కొరకు సిపిఐ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భిన్నత్వంలో ఏకత్వం చేస్తూ ప్రజల మధ్య ప్రాంతీయ విభేదాలు, కులతత్వ, మతతత్వ సృష్టిస్తూ ప్రజలని ప్రక్కదోవ పట్టిస్తున్నా రని ఆయన విమర్శించారు. దేశంలో ప్రశ్నించే గొంతుకలను నిర్మూలన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బహిరంగంగా ప్రకటిస్తూ అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి భాస్కర్, మండల నాయకులు శ్యాంసుందర్, ఎర్రన్న, సౌలు, అంజి, శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి
# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని కొనసాగింపు చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రము రత్నగిరి కాలనీలో ఈరోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో విబి జి రాంజీ చట్టంలో రద్దు చేయాలని, వీటి ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి. ఎం ఆంజనేయులు మాట్లాడుతూ నాడువామపక్ష పార్టీలు సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నేడు కేంద్రంలో పరిపాలన ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దు చేసింది.భారత స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించిన మహాత్మా గాంధీ పేరు తొలగించి విబిజి రామ్ పేరు పెట్టి చట్టానికి భద్రత లేకుండా సంవత్సరంలో రెండు నెలల పాటు ఉపాధి పనిని బందు చేయించడం, పనిచేసుకునే కూలీలకు హక్కు లేకుండా, పాలకుల దయాదాక్షిణ్యాలా మీదనే ఆధారపడే విధంగా 2025/197 నూతన చట్టాన్ని తీసుకొచ్చి పేదప్రజల కడుపు కొట్టేవిధంగా, కాంట్రాక్టర్లకు జోభులు నింపే విధంగా చట్ట రూపకల్పన చేసింది. అంతేకాకుండా ఈ చట్టం ప్రకారంగా కేంద్రం 60 శాతం రాష్ట్రాలకు 40 శాతం వాటా ప్రకారంగా నిధులను విభజించింది. రాష్ట్రాలకు భారం మోపడం ఉపాధి పనిని ఎత్తివేసే కుట్ర చేస్తుంది కేంద్ర ప్రభుత్వం కాబట్టి ఇటీవల తెచ్చిన విభజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం వెంకటస్వామి, మరియు కూలీలు. రాముడు జ్యోతి దేవమ్మ కాశమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందు పంపిణీని ప్రారంభించిన కడ్తాల్ సర్పంచ్

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం పశుసంవర్ధకశాఖ వైద్యులు డాక్టర్ బానునాయక్ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి ముఖ్య అతిధిగా హాజరై గ్రామానికి చెందిన గౌర మల్లయ్యకు చెందిన గొర్రెలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాను, రమేష్, గణేష్ , జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.



# సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- శిబిరానికి పెద్ద సంఖ్యలో తరలివస్తున్న మాడ్గుల మండలంతో పాటు సమీప గ్రామాల ప్రజలు
- నేటితో ఉచితకంటివైద్య పరీక్షలు ముగిసి ఈనెల 29వరకు కొనసాగనున్న కంటి శుక్లాల ఆపరేషన్లు
- " సుంకిరెడ్డి నీవు చల్లంగా వుండాలయ్యా " కంటి శుక్లాల ఆపరేషన్‌లు చేయించుకున్నవారి నోట







మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 26): మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారి సహకారంతో ఈనెల 21 నుండి నిర్వహిస్తున్న ఉచిత కంటివైద్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. గత 6 రోజులుగా కొనసాగుతున్న ఈ శిబిరానికి మాడ్గుల మండలంతో పాటు సమీప మండలాలకు చెందిన వివిధ గ్రామాలు, తాండాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతుండడంతో వాసవీఫంక్షన్‌హాల్ జనసంద్రాన్ని తలపిస్తున్నది. ఈనెల 29వరకు కొనసాగే శిబిరంలో భాగంగా ఈనెల 25న 26న రెండురోజుల్లో 56మంది కంటిశుక్లాల సమస్యతో ఇబ్బందిపడుతున్నవారికి ఉచితంగా ఆపరేషన్‌లు పూర్తిచేయడం జరిగిందని ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా 6రోజులుగా కొనసాగుతున్న కంటి వైద్య శిబిరానికి 4వేల మంది హాజరుకాగా 2672 మందికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి 1750మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు వారు వివరించారు. అదేవిధంగా కంటి శుక్లాల సమస్యతో బాదపడుతున్నట్లు 150మందిని గుర్తించి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేసినట్లు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు వివరించారు. శనివారం నాటితో ఉచిత కంటి పరీక్షలు ముగిసినప్పటికి కంటి శుక్లాల ఆపరేషన్లు ఈనెల 29వరకు కొనసాగుతాయని తెలిపారు. 6వ రోజు ఉచిత కంటివైద్య శిబిరానికి వెయ్యిమంది హాజరుకాగా 650 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 400మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు అందజేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 30మంది కంటి శుక్లాల సమస్యతో ఇబ్బందిపడుతున్నవారిని ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సూధిని జైపాల్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, చంద్రశేఖర్, కొండల్, యాదయ్య, శేఖర్, శ్రీపతి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ, శ్రీను, భాస్కర్‌లతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలు, శంకరా నేత్రాలయ కంటి వైద్యబృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బంపల్లిలో అంగరంగా వైభవంగా బోనాల పండుగ





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డి శం బర్:26): మండల పరిధిలోని గుబ్బం పల్లి లో శుక్రవారం నాడు అంగరంగా వై బావంగా బోనాల పండుగ జరిపారు. గ్రామ సర్పంచ్ ఈరని జంగయ్య కుటుంబ సభ్యుల తో అతని ఇంటినుండి మేళా తాళాలతో పోచమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం 4. గంటలకు అమ్మవారి ఆలయం చుట్టూ బండ్లు, ట్రాక్ట ర్లు 5 ప్రదిక్షణలు చేశాయి. సాయంత్రం 6 గంటలకు గ్రామములోని అన్నివర్గాల వారు బోనాలు తీరిగాయి అని గ్రామ సర్పంచ్ జంగయ్య తెలిపారు. ప్రతి ఏటా డి శం బర్ నెలలోనే మా గ్రామములో బోనాల పండుగ జరుపుకుంటాము అని ఆయన తెలిపారు. ఈ బోనాల పండుగ రాష్ట్ర ములోనే ఈ బోనాల పండుగ ఈ నెలలో మా గ్రామములో జరుపుతారని ఆయన తెలిపారు. మరియు వచ్చే జనవరి నెలలో మాగ్రామ గుబ్బం దగ్గర వారం రోజుల పాటు జాతర జరుగుతుంది అని సర్పంచ్ జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగారి జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ యువ నాయకులు పెద్ద కుర్వ. మల్లేశ్, గూడూరు పెద్ద రాంరెడ్డి, బండి గోపాల్, బండి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బండి నిర్మల, వేణు గౌడ్, శివరములు గౌడ్, రవీందర్ గౌడ్, పి. కే. నర్సింలు, నర్సింహులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి పల్లి నర్సింహులు గౌడ్, ఉపాధ్యక్షుడు మల్లేశ్, పి కే రమేశ్, మాజీ ఎం పి టి సి పులిమద్ది గోపాల్, గణేశ్, జి. సంజీవ రెడ్డి, క్.. శ్రీనివాస్, సి కే శేకర్, జి. చిన్న రాంరెడ్డి వెంకటరెడ్డి, ఈ. చిన్న చెన్నయ్య, ఈ. గోపాల్, టి. గోపాల్ రెడ్డి, జి. సురేందర్ రెడ్డి, కోర్టు సుపరిండెంట్ బి. జంగయ్య, కే. హారి, గ్రామ ఉప సర్పంచ్ రజనీ కాంత్ గౌడ్, నవీన్ గౌడ్, దేవేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, కే. మల్లేశ్ ముదిరాజ్, మీసాల సత్యం, ఎస్. శ్రీనివాస్, సుం డు మల్లేశ్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వీరేందర్‌గౌడ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 26) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం చేవెళ్ల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటం అందజేశారు. బీజేపీ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న తూళ్ల వీరేందర్‌గౌడ్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు ఉన్నత పదవులు జరుపుకుని పార్టీ పటిష్టకు పాటుపడేలా భగవంతుడు ఆయనకు శక్తి ప్రసాందించాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణాగౌడ్, యువనాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు పత్తి సత్యనారాయణ, బొబ్బిలి కుమార్‌గౌడ్, కృష్ణమోహన్, వడ్డే రాంచంద్రయ్య, నహీంభాయ్ తదితరులు ఉన్నారు.



# వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా తన నివాసంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి మీ సేవలు ఎంతగానో అవసరమని గుర్తు చేశారు.

# పశువుల పెంపకందారులు నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి



మంచాల, మేజర్ న్యూస్,( డిసెంబర్ 26) :మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం ఆగపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్కుమాల ఉమా, ఉప సర్పంచ్ యాట రమేష్ ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ పశువుల పెంపకం దారులు ప్రతి ఒక్కరు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ పేగు పురుగుల వల్ల పశు మల ఆరోగ్యం దెబ్బతిని బరువు తగ్గడం, పిల్లల మరణాలు సంబవించడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. రైతులు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి డీవార్మింగ్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. సుధ, సిబ్బంది శ్రీశైలం, గోపాలమిత్ర బాబు, రైతులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా...

**షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**



షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 26) షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి, బోడంపహాడ్, తాళ్లపల్లి గ్రామాలలో బిఆర్‌ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి పర్యటించారు. తాళ్లపల్లి లో కూకట్పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు తండ్రి సాములయ్య,మన్మర్రి లో టిఆం ్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డి కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి, బోడంపహాడ్ లో సుధాకర్ రెడ్డి బంధువు గూడూరు రాంరెడ్డి, బాలకృష్ణ తండ్రి మల్లయ్య మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమం లో ఆయా బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## అభినందన సభలో పాల్గొన్న.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 26):కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అనూష మేఘరాజ్ ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా హాజరైన.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలో ఈ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.గ్రామ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు.అనంతరం నూతన సర్పంచ్ అనూష మేఘరాజ్ మాట్లాడుతూ..తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు.మా గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యేని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, మాజీ సొసైటీ చైర్మన్ లు సతీష్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సర్పంచులు కాటం రామచంద్రయ్య,నారాయణ, మాజీ సొసైటీ డైరెక్టర్ రాము, పరశురాం,గోపాల్,భాస్కర్ వివిధ గ్రామాల ఉపసర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూము కుంట డివిజన్ పేరు మార్చొద్దు..! – అఖిలపక్షంగా ఏకగ్రీవ తీర్మానం

శామిర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 26)ః జీహెచ్ఎంసీ పరిధిలోకి విలీనమైన మల్కాజిగిరి జోన్, కీసర సర్కిల్‌లోని తూము కుంట (300) డివిజన్ పేరును ఎట్టి పరిస్థితుల్లో మార్చొద్దని తూము కుంట అఖిలపక్ష నాయకులు, యువకులు, ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణలో భాగంగా తూము కుంట మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేసి, మల్కాజిగిరి జోన్ కీసర సర్కిల్‌లో 300వ డివిజన్‌గా “తూము కుంట” అని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. అయితే అభ్యంతరాల స్వీకరణ సమయంలో 300వ డివిజన్‌కు వేరే పేరు ప్రతిపాదించినట్లు వార్తల్లో రావడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తూము కుంట మున్సిపాలిటీగా కొనసాగిందని, డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు తూము కుంట కేంద్రంగా ఉందని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉండటం, మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఇక్కడే ఉండటం, చారిత్రక నేపథ్యం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని 300వ డివిజన్ పేరును యథావిధిగా “తూము కుంట”గానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్



అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిలను తూము కుంట పట్టణ ప్రజలు, నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బి. రాజు యాదవ్, టి.ఆర్. రవీందర్ గౌడ్, ఎన్. రవీందర్ గౌడ్, నోముల శ్రీనివాస్ రెడ్డి, ఎం. దయానంద్, ఆర్. ప్రవీణ్ గౌడ్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు చైతన్యవంతులుగా పనిచేసుకోవాలి...

## ★ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్



చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26): తెలంగాణ రాష్ట్ర సర్పంచ్లుకు తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ తరఫున మందిపాల్ వెంకట్ శుభాకాంక్షలు తెలుపుతూ...సర్పంచులు రాజకీయాలకు అతీతంగా జనవరిలో మండల, జిల్లా, రాష్ట్ర సంఘాలు ఏర్పాటు చేసుకొని గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం 50 శాతం నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని,అభివృద్ధే ద్యేయంగా సర్పంచులు పనిచేయాలి అని ప్రెస్ మీట్ ద్వారా తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ సర్పంచులను కోరడం జరిగింది.మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ఇంకా కలలుగానే మిగులుతుంది అని తెలంగాణా పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ అన్నారు. మూడు విడతల పంచాయతీ ఎన్నికలు ఫలితాల అనంతరం రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ మాట్లాడుతూ...మునుపెన్నడూ లేని విధంగా యం.పి,యం.యల్.ఏ ఎన్నికల కు ధీటుగా అభ్యర్థులు గెలుపు కొరకు ఖర్చు చేశారని పల్లెలకు ఇది మంచి పరిణామం కాదని అభిప్రాయ పడ్డారు. మందు, మాంసం, డబ్బు విచ్చలవిడిగా గ్రామంలో బహిరంగంగా పంపిణీ జరుగుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకున్న పాపానపోలేదు అని అన్నారు.దీనివలన అభ్యర్థులు ఆర్థికంగా నష్టపోయి చివరకు కుటుంబాలు వీదిన పడిన దాఖలాలు ఎన్నో ఉదాహరణలు మన కళ్ళముందు కనిపిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం దీనిని పరిగణలోకి తీసుకోక పోవడం శోచనీయం అన్నారు.గ్రామ అభివృద్ధే ధ్యేయంగా, విజయమే పరమావధిగా డబ్బును లెక్క చేయకుండా సర్పంచులు, వార్డ్ మెంబర్స్ ఎంతో ఉత్సాహంగా ఎన్నికలలో పాల్గొన్నారు అని తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ తన సుదీర్ఘ ప్రసంగంలో అభిప్రాయ పడ్డారు.అయితే ప్రభుత్వం దీనిని గమనంలో తీసుకుని అభ్యర్థుల ఆసక్తిని గమనించి స్థానిక సంస్థల ప్రతినిధి గా గెలిచిన అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ లకు బడ్జెట్ లో నేరుగా 50 శాతం నిధులు కేటాయించి సర్పంచులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం అనంతరం ఏనాడు ఏ ముఖ్యమంత్రి పంచాయతీ లకు బడ్జెట్ లో నేరుగా నిధులు కేటాయించలేదని అన్నారు.చట్టాలు చెపుతున్నా, రాజ్యాంగం మొత్తుకుంటున్నా ముఖ్యమంత్రులు గ్రామ పంచాయతీలను పెడచెవిన పెట్టి సర్పంచులను గ్రామంలో ఉత్సవ విగ్రహంలా ఉంచారు అన్నారు. దీనికి భిన్నంగా నేటి ముఖ్యమంత్రి 73,74 రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్టికల్ 2492 లో 11 వ షెడ్యూల్ లో పొందుపరచిన 29 అంశాలను పంచాయతీలకు బదలాయించాలని డిమాండ్ చేశారు. విధులు, నిధులు, అధికారాలతో పాటు బడ్జెట్ లో సింహ భాగం పంచాయతీ లకు నిధులు కేటాయించి దేశంలో నే ఆదర్శ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ముందు వరుసలో నిలబడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ కోరుకుంటుంది అని మందిపాల్ వెంకట్ అన్నారు.గ్రామాలలో గ్రామ ప్రజలు సర్పంచులుగా,వార్డు మెంబర్లుగా గెలిపించినందుకు గ్రామంలో ప్రజలకు ఏదోఒకటి చేయాలనే ఉద్దేశంతో సర్పంచులు అభివృద్ధి పనులు పూర్తి చేస్తే నేటికి బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు ఎన్నో గత అనుభవాలు ఉన్నాయి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభల ద్వారా రాష్ట్రంలో ఉదహరించారు.అయినా నేటికి ఇంకా పాత సర్పంచులకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి అన్నారు.ఇలాంటి దుస్థితికి నేటి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రాకుండా చూడాల్సిన భాధ్యత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఉందని తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ ప్రెస్ మీట్ ద్వారా అన్నారు.

# గాలిపటం మాంజా మృత్యుపాశం.....!

## ★బైక్‌పై వెళ్తున్న జశ్వంత్ రెడ్డికి మాంజా తగిలి మెడపై తీవ్ర గాయం



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్,26): గాలిపటం మాంజా మరోసారి ప్రాణాలకు ముప్పుగా మారింది. మేడ్చల్ జిల్లాలో బైక్‌పై వెళ్తున్న యువకుడికి చైనా మాంజా తెగి మెడకు తీవ్ర గాయం కావడంతో 19 కుట్లు వేయాల్సి వచ్చింది. ఈ ఘటన కీసర ప్రాంతంలో కలకలం రేపింది.మల్కాజిగిరి జోన్, కీసర సర్కిల్, కీసర డివిజన్ పరిధిలోని మల్లిఖార్జున నగర్ కాలనీలో శుక్రవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుడు పినింటి సుధాకర్ రెడ్డి కుమారుడు జశ్వంత్ రెడ్డి బైక్‌పై వ్యవసాయ పొలం వద్దకు వెళ్తుండగా, గాలిలో ఉన్న గాలిపటం మాంజా అకస్మాత్తుగా అతని మెడకు చుట్టుకుంది. పదునైన మాంజా గొంతులోపలికి కోసుకుపోవడంతో యువకుడు రోడ్డుపైనే కుప్పకూలిపోయాడు.

తీవ్రంగా గాయపడిన జశ్వంత్ రెడ్డిని స్థానికులు వెంటనే కీసరలోని నితిన్ హాస్పటల్‌కు తరలించారు.అక్కడ వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి మెడకు సుమారు 19 కుట్లు వేశారు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో కీసర ప్రాంతంలో నిషేధిత చైనా మాంజా విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. కొందరు దుకాణదారులు దొంగచాటుగా చైనా మాంజాను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ, వాణిజ్య శాఖలు, అలాగే జిల్లా యంత్రాంగం సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టి అక్రమ మాంజా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నిషేధిత చైనా మాంజాను పూర్తిగా అరికట్టకపోతే మరిన్ని ప్రాణాపాయాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# చైనా మాంజదారం వాడొద్దు....

## ★పతంగులను ఖాళీ ప్రదేశాల్లో ఎగురేద్దాం...సంక్రాంతిని సందడిగా చేసుకుందాం

## ★కీసర మండల బిజెపి అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్



కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 26) : సంక్రాంతి పురస్కరించుకుని యువత ఎగురవేసి పతంగులు ఖాళీ ప్రదేశాల్లో నుండి ఎగురవేస్తూ వేడుకలను సందడిగా జరుపుకోవాలని కీసర మండల బిజెపి అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. హిందు పండుగల్లో మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతికి ఓ ప్రత్యేక స్థానం ఉందని ఆయన గుర్తు చేశారు. పండుగ సందడిగా, ఆనందంగా ఉండాలి కానీ ఏ కుటుంబంలో అపశృతి కలగకుండ చూసుకోవాలన్నారు. సంక్రాంతి లో భాగంగా యువత పెద్ద ఎత్తున్న నెల ముందు నుండే పతంగులను పోటాపోటీగా ఎగురవేస్తుండటం జరుగుతుందని కానీ ప్రహరీ లేని భవనాలు, విద్యుత్ తీగల కు దెగ్గరగా ఉండే ప్రదేశాల నుండి ఎగిరవేయడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయనే విషయం గమనించాలన్నారు.

★చైనా మాంజతో కీసరలో ప్రమాదం.....చైనా మాంజ దారంను ప్రభుత్వం నిషేదించిన కూడా అక్రమంగా కొందరు దుకాణదారులు విక్రయాలు జరుపుతున్నారని మండల బిజెపి అధ్యక్షుడు కొల బాల్ రాజ్ యాదవ్ వాపోయారు. దాని ప్రభావం గమనించని యువత సరదాల కోసం కొనుగోలు చేసి పతంగులు ఎగురవేస్తే అవి తెగి రోడ్లపై, చెట్లపై వేలాడుతున్నాయని అన్నారు. దాంతో వాహనదారులకు తెలియని ప్రమాదాలు జరుగుతున్నాయని నేడు కీసరలో 17సంవత్సరాల వయస్సు కలిగిన పిన్నింటి జశ్వంత్ రెడ్డి మాంజ దారం గొంతు భాగంలో తెగి 12కుట్ల వరకు పడిన సందర్భం గుర్తుచేశారు. పోలీస్ అధికారులు ఈ విషయంలో నిఘా ఏర్పాటు చేసి మాంజాదారం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.

## సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి బర్త్ డే విషెష్ చెప్పిన శ్రీనివాస్ రెడ్డి

### ★వేం నరేందర్ రెడ్డిని కలిసిన బుయ్యని



తాండూరు,మేజర్ న్యూస్ (డిసెంబర్ 26)ఃతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడైన (ప్రజా వ్యవహారాలు )చూసే వేం నరేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం నాడు పలువురు నేతలు, తదితరులు పెద్ద ఎత్తున బర్త్ డే విశేష్ చెప్పారు. ఇందులో భాగంగానే తాండూరు కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత మరియు ఆర్ బీ ఓ ఎల్ ఫ్యాక్టరీ సీఈఓ ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. శ్రీనివాస్ రెడ్డి కలువగానే వేం నరేందర్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా శ్రీనివాస్ రెడ్డి ని పలుకరించారు. దింతో శ్రీనివాస్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి కీ జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**గట్టు సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఆలూరు గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఉలిగేపల్లి నర్సింహులు, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఇలాంటి క్రిస్టమస్ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నా అని ఈ ప్రజలను ప్రేమ అనురాగాలతో ఒకరిని ఒకరు ప్రేమించే విధంగా ఈ లోకానికి దిగివచ్చి మనుషులను ప్రేమించే దేవునిగా ఈ భూలోకమంత తిరిగి అనేకులకు మేలు చేసిన దేవునిగా ఈరోజు మనము పండగ జరుపుకుంటున్నామని ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక పాస్టరు చైతన్య అందరికీ చక్కటి వాక్యాన్ని వినిపించి అనేకులు ఏసుక్రీస్తుని నమ్ముట వలన మనకు స్వర్గము అనే పరలోక రాజ్యము దొరుకుతుందని ప్రజలకు హితబోధ చేసినారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్‌ను సన్మానించినా కాకర్ల భీమయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధిసూర్యన్యూస్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బాధ్యత నుండి పదోన్నతి పొంది కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమింపబడ్డ రఘువీర్ యాదవ్ స్వగృహంలో వారి తండ్రిగారైన కురుమన్న సమక్షంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్య శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు ఇదే కృషితో వారు జీవితంలో ఎన్నో మరెన్నో పదవులు పొందాలని దానికై అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు ఎప్పటికీ వారి వెంట ఉండాలని దీవించారు సందర్భంగా ఇంటికి వచ్చిన అయ్యప్ప సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కాకర్ల భీమయ్యని ఆర్ఎస్ఎస్ జ్యేష్ఠ కార్యకర్త శ్రీ కురుమన్న నుపూలమాలతో సత్కరించారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం




**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** సిపిఐపార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం ఆత్మకూర్ సిపిఐ పార్టీ మండల కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నరసింహ శెట్టి మాట్లాడుతూ కార్మికుల రక్తంతో తడిసిన ఎర్ర గుడ్డ నీ కమ్యూనిస్టుల జెండా అని నాయకులు ప్రసంగించారు ముఖ్యంగా కార్మికులు 10 గంటలు తగ్గించాలని జీతాలు పెంచాలని సమాజంలో కష్టజీవుల రాజ్యం రావాలని అందరూ సమానమేనని కమ్యూనిస్టులు ప్రజల తరపున పోరాడే వాళ్లే కమ్యూనిస్టులని అన్యాయాలు అక్రమాలు దోపిడీ లేని సమాజమే తమ ధ్యేయమని దానికోసం నిరంతరము పోరాటం చేసే వాళ్లే కమ్యూనిస్టులని పార్టీ సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు సీ నరసింహ శెట్టి మాట్లాడారు మాట్లాడారు. జనవరి 18న ఖమ్మంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల వసంతోత్సవాన్ని జయప్రదం చేయాలని అందుకు కార్మికులు కర్షకులు మేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అదేవిధంగా రాజకీయాల్లో కూడా ప్రాతినిత్యం ఉండేలా రాజకీయాల్లో పాల్గొనాలని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని మాట్లాడారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లక్ష్మీ నారాయణ శెట్టి, పట్టణ కార్యదర్శి లింగన్న ,బాలకృష్ణ ,ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

### గడిచిన రెండేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో

# తట్టెడు మన్ను తీయని కాంగ్రెస్

- పెండింగ్ పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి
- 9లక్షలకు ఎకరాలకు సాగునీళ్లు అందించిన ఘనత కేసీఆర్ దే
- రైతులు కష్టపడుతుంటే విహార యాత్ర చేస్తున్న జిల్లా మంత్రి
- సోలిపూర్, సవాయిగూడెం ఫలితాలపై కోర్టులో కేసులు వేసాం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పాలనందించాలి : మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్ర శేఖర్ రెడ్డి





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా తమ ప్రభుత్వంలో 90 శాతం పనులు పూర్తి చేసినప్పటికి మిగిలిన పనులను చేయకుండా గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టేడు మన్ను కూడా తీయలేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాస గృహం నుండి స్థానిక నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం రాజాపేట గ్రామ శివారులో గల జిల్లా పార్టీ కార్యాలయంలో నూతన సర్పంచులు, ఉపసర్పంచుల,వార్డు మెంబర్లకు అభినందనలు తెలుపుతూ పాలమూరు నది జాలాల హక్కుల సాధనకై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో 35 లక్షల ఎకరాలు సాగు భూమి ఉండగా, అందులో కేవలం 10 లక్షల ఎకరాల్లో సాగు నీరు పారుతుందని..వాటిలో 9 లక్షల ఎకరాలకు కేసిఆర్ ప్రభుత్వంలో సాగు నీరును అందించడం జరిగిందన్నారు.మిగిలి పోయిన పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు.మనకు కృష్ణ నదిలో నికర జలాల్లో ఒక్క పాలమూరుకు 200 టిఎంసి లు రావాలని, కానీ ప్రాజెక్టు లలో 40 టిఎంసిలు కూడా లేవన్నారు.తెలంగాణకు నీళ్లు వద్దని చంద్రబాబు కింద పని చేసిన అధికారిని తెలంగాణ ప్రభుత్వ నీటి సలహాదారుడిగా ఇక్కడి సిఎం పెట్టుకున్నారని మండిపడ్డారు.జూరాల ప్రాజెక్టు నుండి 45 రోజులు వరద నీరు వృధాగా సముద్రంలో కలిసిన తరువాత కేఎల్ఐ మోటార్లు ఆన్ చేసారని, ముందే ఆన్ చేస్తే ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.నీళ్లు లేక రైతులు కష్టపడుతుంటే ఇక్కడ ఉన్న జిల్లా మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి సోమశిలలో విహార యాత్ర చేస్తున్నాడని అయన విమర్శించారు. సోలిపూర్,సవాయిగూడెం ఎన్నికల ఫలితాలపై కోర్టుకు వెళ్లాం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సోలిపూర్, సవాయిగూడెంలో ముందుగా మనవాళ్ళు గెలిచారని చెప్పిన అధికారులు తరువాత కాంగ్రెస్ వాళ్లు గెలిచారని చెప్పారని దాని మీద కోర్టులో కేసులు వేయడం జరిగిందని మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి అన్నారు.త్వరలోనే తీర్పు వస్తుందన్నారు.

***పారదర్శక పాలనందించాలి:మాజీ పార్లమెంట్ సభ్యులు..***
***– రావుల చంద్ర శేఖర్ రెడ్డి***




గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పాలనందించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు.రావుల చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు.ప్రతి దానికి డబ్బు అవసరం లేదని,మనసు పెట్టి ప్రజలోకి వెళ్ళితే ఆదరిస్తారని ఆయన వివరించారు.కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిదులు నేరుగా గ్రామ పంచాయతీలకు వస్తాయని ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమం లో నాగం తిరుపతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ ఎంపిపి కృష్ణ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు మాణిక్యం, నాయకులు విజయ్, కురుమూర్తి యాదవ్, చిట్యాలరాము తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ మండలంలోని ఆ ఐదు గ్రామాల పరిస్థితి ఏమిటి




**సూర్య న్యూస్ అమ్రాబాద్:** అమ్రాబాద్ మండలం లోని ఐదు గ్రామాలకు సర్పంచ్ ఎన్నికలు జరగలేదు కారణం అక్కడ ఎస్టీ జనాభా లేకపోవడం. ఐదు గ్రామాలు మన్ననూరులోని ప్రశాంత్ నగర్ కాలనీ. కలమలోని పల్లి. బి కే లక్ష్మాపూర్. వంగురోనిపల్లి. కుమ్మరో నిపల్లి. ఈ ఐదు గ్రామాలలో ఎస్టీ జనాభా లేకపోవడంతో ఎస్టీలకు కేటాయించిన సర్పంచ్ ఎన్నికలు జరగలేదు. దీనితో గ్రామాలలో పరిపాలన కుంటుపడింది. అధికారుల జోక్యం లేక గ్రామాలలో పారిశుధ్యం మరియు పాలన జరగడం లేదు. ప్రభుత్వ నిర్ణయం న్యాయస్థానం తీర్పు కోసం ఈ గ్రామాల ప్రజలు వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757